# Sample Theory Notes

## *Unit 1* : Nadam, Shruti, Swara-s

### Nadam

Nadam is a musical sound. The whole subject of music is related to Nadam. Nadam gives rise to Shrutis, and Shrutis gives rise to Swaras and Swaras again to ragas.

#### *Meaning of Nadam*

In the word ***Nada***, ***Na*** denotes Prana (Wind) and ***Da*** denotes Anala (Fire). Nadam is produced by the combination of Prana and Anala.

#### *Source of Nadam*

The wind continues in the Brahma granthi rising along the upward path, noticeable the sound on the navel, the heart, the throat, the head and the mouth.

#### *Divisions of Nadam*

- *Ahata Nadam*: Produced by the conscious effort of a man. The sound which gives pleasure to the mind is called 'Ahata Nada'. The science and art of music as practiced in this world, is Ahata Nada. It is brought to light with the division "Gita, Vadya, Nritya'.
- *Anahata Nadam*: Produced without the conscious effort of a man. This is the music of nature. This is Audible only to Yogis. It is also called '*Yogopasana*'.

### Shruti

The smallest audible sound is called Shruti. It is also called *Microtone*. There are a total of 22 Shruti-s in an Octave.

  - Key note - Aadhar Shadjam
  - Dominant Note - 5th note - Panchamam
  - Sub-Dominant Note - 4th note - Madhyamam
  - Natural Swara-s (Prakriti Swaras): Shadjam, Panchamam

#### *Sruti Sadhana Swara-s*

- *Shadja Shruti*: Compulsory to all Raga-s.
- *Panchama Shruti*: Aadhar Shadjam, Madhya Sthayi Panchamam, Tara Sthayi Shadjam to all Sampoorna Ragas / to all Ragas having Panchama Swaram.

Swara Raga Jhari

- *Madhyama Shruti*: Aadhar Shadjam, Madhya Sthayi Sudha Madhyamam, Tara Shadjamam to all Panchama Varja - Suddha Madhyama Raga-s. And also to Panchamantya, Daivatantya, Nishadantya Raga-s.

## Swara-s

| *Swara No.* | *Swara name* | *Origin (From sounds of different animals)* | *Indian Representation* | *Western Representation* |
|---|---|---|---|---|
| 1. | Shadja | The cry of a peacock | Sa | doh |
| 2. | Rishabha | The lowing of a bull / skylark | Ri | ray |
| 3. | Gandhara | The bleating of a goat | Ga | me |
| 4. | Madhyama | The call of a heron / dove | Ma | fa |
| 5. | Panchama | The call of a cuckoo or nightingale | Pa | soh |
| 6. | Dhaivata | The neighing of a horse | Dha | lah |
| 7. | Nishada | The trumpeting of an elephant | Ni | Si / te |

Swara Raga Jhari

# Unit 1 : నాదం, శ్రుతి, స్వరాలు

## నాదం

నాదము అనగా సంగీత ధ్వని. సంగీతం అంతా నాదమయమైనది. నాదం నుంచి శ్రుతులు, శ్రుతుల నుంచి స్వరాలు, స్వరాల నుండి రాగాలు అనే క్రమంలో నాదం వృద్ధి చెందినది.

### నాద శబ్దార్థం

నాదం అనే పదంలో 'నకారం' అనగా ప్రాణ వాయువు, 'దకారం' అనగా అగ్ని, దానినే అనలము అని కూడా అంటారు. ప్రాణాగ్నుల సంయోగం వలన నాదం అనేది ఏర్పడుతుంది.

### నాదోద్భవ స్థానములు

మానవుని శరీరంలో ప్రాణవాయువు బ్రహ్మ గ్రంధి అనే మూలాధారం నుంచి ఊర్ధ్వ ముఖముగా (అంటే ఆరోహణ క్రమంలో) ప్రయాణం చేసి నాభి, హృదయము, కంఠము, శిరస్సు, ముఖము అంటే నోటి ద్వారా వెలుపలికి వస్తుంది.

### నాద వర్గీకరణ

నాదం అనేది ఆహతనాదం, అనాహత నాదం అని రెండు రకాలుగా విభజింపబడింది.

- ఆహతనాదం: అనగా ప్రేరేపించబడేది. జన రంజకమైనది. సంగీత శాస్త్రం అంతా కూడా ఆహతనాదాన్ని ఆధారంగా చేసుకునే గీత, వాద్య, నృత్యాలు అనేవి జన రంజకముగా అభివృద్ధి చెందినవి.
- అనాహత నాదం: ఇది ప్రేరేపింపబడకుండా సహజ సిద్ధంగా సాధన చేయబడేది. యోగులకు మాత్రమే సాధ్యమైన రీతిలో ఉంటుంది. దీనినే యోగోపాసన అని కూడా అంటారు. అనగా తనలో తానుగా ధ్యానించేదే అనాహత నాదం.

## శ్రుతి

అతి సూక్ష్మమైన ధ్వని విశేషము. దీనినే **మైక్రో టోన్** అని అంటారు. ఒక స్థాయిలో 22 శ్రుతులు ఉన్నాయి.

- కీ నోట్: అనగా ప్రధానమైన లేదా ఆధారమైన స్వరం; ఆధార షడ్జమం
- పంచమం: దీనినే **డామినేట్ నోట్** అని, ఫిఫ్త్ నోట్ అని అంటారు.
- మద్యమం: దీనినే **సబ్ డామినేట్** అని, ఫోర్త్ నోట్ అని అంటారు.
- షడ్జ, పంచమాలని ప్రకృతి స్వరాలు అని అంటారు.

**శ్రుతి సాధన స్వరాలు**

- షడ్జమ శ్రుతి: అన్ని రాగాలు.
- పంచమ శ్రుతి: పంచమం స్వరం కలిగిన రాగాలను పాడేటప్పుడు ఆధార షడ్జమం, పంచమం, తారస్థాయి షడ్జమం క్రమంలో శ్రుతిని పెట్టుకొనవలెను.
- మధ్యమ శ్రుతి: పంచమ వర్జ్య రాగాలు పాడేటప్పుడు మధ్యమ శ్రుతిని పెట్టుకొనవలెను. అనగా షడ్జమం, మధ్యమం, తారస్థాయి షడ్జమం ఈ క్రమంలో శ్రుతిని పెట్టుకొనవలెను. ఇంకను పంచమాంత్య, దైవతాంత్య, నిషాదాంత్య రాగములకు కూడా ఈ మద్యమ శ్రుతినే పెట్టుకొనవలెను.

## స్వరాలు

| క్రమ సంఖ్య | స్వరనామం | స్వరముల ఆవిర్భావములో జంతువుల శబ్దాలు | భారతీయ స్వరాలు | పాశ్చాత్య స్వరాలు |
|---|---|---|---|---|
| 1. | షడ్జమం | నెమలి కూత | స | డో |
| 2. | రిషభం | వృషభ ధ్వని | రి | రే |
| 3. | గాంధారం | మేక శబ్దం | గ | మీ |
| 4. | మధ్యమం | క్రౌంచ పక్షి పలుకులు | మ | ఫా |
| 5. | పంచమం | వసంత ఋతువు నందలి కోకిల కూత | ప | సో |
| 6. | దైవతం | గుఱ్ఱపు ధ్వని | ద | లా |
| 7. | నిషాదం | ఏనుగు ఘీంకారం | ని | సి / టి |

Swara Raga Jhari